క్లుప్తంగా

ఆలయానికి రూ.80 వేల విరాళం

సీఎస్‌పురం: మండలంలోని అయ్యలూరివారి పల్లి సమీపంలోని తిరుమలకొండ తిరుమల నాథ స్వామి ఆలయానికి రూ.80 వేల విరాళం అందజేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తులబందుల చలమయ్య నాయుడు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. దాతల సహ కారంతో ఆలయాన్ని పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గుడ్లూరు: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ 33 కేవీ ఫీడర్ పరిధిలో తెట్టు వైపు పనులు చేస్తున్నందున తెట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధ వారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. తెట్టు వైపు రహదారిలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్లను కొట్టివేస్తున్నందున తెట్టు, ఏలూరుపాడు, చేవూరు, రావూరు, మోచర్ల, పాజర్ల, వీరేపల్లి, చాగోళ్లు గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నామ న్నారు. వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉలవపాడు: మండల పరిధిలోని భీమవరం సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ నర సింహారావు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని భీమవరం, బద్దిపూడి, కృష్ణాపురం గ్రామాల్లో విద్యుత్ కోత విధిస్తున్నామన్నారు. ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

138 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా మంగళ వారం రెడ్డెంవారిపల్లి, వేములపాడు, నల్లగండ్ల, గాయంవారిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వైద్య పరీ క్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సందీప్, వైద్య సిబ్బంది, సీహెచ్ఎం కేవీ చెన్నయ్య, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, 104 వాహన సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు పాపిరెడ్డి

పామూరు: నిస్వార్థ ప్రజాసేవకుడైన మాజీ ఎమ్మెల్యే దివంగత సూరా పాపిరెడ్డి అందరికీ ఆదర్శమని సీపీఎం మండల కార్యదర్శి కొమ్మ లపాటి మాల్యాద్రి పేర్కొన్నారు. సూరా పాపి రెడ్డి 16వ వర్ధంతి స్థానిక వెంకోబరావుహా ల్‌లో షేక్.మీరావలి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

చాగల్లు సచివాలయం పరిశీలన

ఉలవపాడు: మండల పరిధిలోని చాగల్లు సచి వాలయాన్ని ఎంపీడీఓ చెంచమ్మ మంగళ వారం పరిశీలించారు. కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు. ఉద్యోగులు బాధ్య తగా పనిచేయాలని తెలిపారు. స్పందనను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరి ష్కరించాలని తెలిపారు.

సచివాలయానికి వితరణ

కందుకూరు రూరల్: మండలంలోని ఓగూరు సచివాలయానికి కందుకూరు పట్టణానికి చెం దిన అసిస్టెంట్ ఫైట్ మాస్టర్ సయ్యద్ అబ్దుల్లా పలు ఎలక్ట్రికల్ వస్తువులు, సీసీ కెమెరాలు అం దజేశారు. వీటిని మంగళవారం సచివాలయం లో జెడ్పీటీసీ తొట్టెంపూడి శ్రీనివాసులు, యనమద్రి మాచర్ల, దగ్గుమాటి కోటయ్య, పం చాయతీ కార్యదర్శి మాల్యాద్రి, సచివాలయ సిబ్బందికి అందజేశారు.

శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

వలేటివారిపాలెం: పట్టభద్రులు ఎమ్మెల్సీ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు. మండలంలోని పోలినేనిపాలెంలో మంగళవారం జెడ్పీటీసీ భారతి, ఎంపీపీ పానుగుటి మౌనిక పట్టభద్రుల నివాసానికి వెళ్లి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పోలినేనిపాలెంలో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఆమె వెంట జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి, ఇం టూరి హరిబాబు, ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, వేణుగోపాల్ రెడ్డి, యాళ్ల శివకుమా ర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సమావేశం

టంగుటూరు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయంలో 14వ విడత సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ అధికారి వెంకటస్వామి అధ్యక్షత వహిం చి అభిప్రాయాలు సేకరించారు.

నిందితుల అరెస్టు

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపా డులో గత నెల 24న జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై త్యాగరాజు తెలిపారు. కొల్లూరుపాడు గ్రామా నికి చెందిన అమ్మనబ్రోలు రవిపై హత్యా యత్నం చేసిన కోటు హరికృష్ణ, ఎండేటి వెం కటేష్‌లను ఉలవపాడు నార్త్ బైపాస్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. జడ్జి ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.



కశ్మీర్ రెడ్ ఆపిల్ బేర్



ఆపిల్ బేర్ తోట

ఉద్యోగం వదిలి.. సాగు వైపు కదిలి..

- ఆపిల్ బేర్ సాగులో యువ రైతు
- ఏడు ఎకరాలు కౌలుకు తీసుకొని కశ్మీర్ రెడ్, గ్రీన్ ఆపిల్ బేర్ వెరైటీలు సాగు
- కూలీలతో అవసరం లేకుండా కుటుంబ సభ్యులే కలిసి పనులు
- ప్రైవేటు ఉద్యోగాన్ని వదిలి వ్యవసాయం వైపు

కందుకూరు రూరల్: యువత ఆలోచనల్లో మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు చదువు అయిపోగానే సిటీలకు పరుగులు తీసేవారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత స్వగ్రామంలోనే ఉపాధి అవకా శాలు చూసుకుంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయం వైపు మొగ్గుచూపు వారి సంఖ్య పెరుగుతోంది.

ఉద్యోగం వదులుకొని సాగు వైపు..

కందుకూరు పట్టణంలోని వెంకటాద్రిపాలెంకు చెందిన చిడిపోతు మధు ఎంబీఏ వరకు చదువుకు న్నాడు. హైదరాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం లో చేరాడు. ఐదేళ్లు ఉద్యోగం చేసిన తరువాత సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయంపై దృష్టి సారించాడు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న సమాచారంతో పం టల సాగుపై అవగాహన పెంచుకొని ఉద్యోగాన్ని వదిలి వ్యవసాయం వైపు అడుగులు వేశాడు. అయితే సంప్రదాయ పంటల వైపు కూడా వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగుతున్నాడు.

వినూత్నంగా పంటల సాగు..

మండలంలోని మహదేవపురం పరిధిలో ఉన్న ఏడు ఎకరాలను కౌలుకు తీసుకున్నారు. మూడు ఎక రాల్లో కశ్మీర్ రెడ్ ఆపిల్ బేర్, ఎకరంలో గ్రీన్ ఆపిల్ బేర్‌ను వేశాడు. మిగిలిన మూడు ఎకరాల్లో తైవాన్ జామ సాగు చేశాడు. ఆపిల్ బేర్ మొక్క కొనుగోలు నుంచి వ్యవసాయ ఖర్చులతో సహా ఎకరానికి రూ.లక్ష ఖర్చు పెట్టిబడి పెట్టాడు. ఎకరానికి 400 మొక్కల వరకు నాటారు. ఆపిల్ బేర్ వేసిన ఏడాదికి కాపుకు వస్తుంది. రెడ్ ఆపిల్ బేర్ ఎకరానికి 7–10 టన్నుల వరకు దిగుబడి వస్తుండగా గ్రీన్ ఆపిల్ బేర్ మాత్రం ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రెడ్ ఆపిల్ బేర్ దిగుబడి తక్కువగా ఉన్నప్పటికి ధర మాత్ర కేజీ రూ.80 వరకు పలుకుతుంది. గ్రీన్ ఆపిల్ మాత్ర రూ.40 నుంచి రూ.50 వరకు ధర పలుకుతుంది. రెడ్ ఆపిల్ బేర్ మాత్రం ఆకర్షణీయంగా ఉండటంతో పాటు రుచిగా ఉండటంతో ఎక్కువగా అమ్ముడవుతోం దని చెబుతున్నాడు. కాయలను బయట మార్కెట్‌కు పంపించకుండా పక్కానికి వచ్చిన కాయను తోట వద్దే విక్రయిస్తున్నారు. అదే విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో ఇదే రెడ్ ఆపిల్ బేర్ ధర రూ.200 నుంచి రూ.250 వరకు పలుకుతుందని రైతు తెలిపారు. అదే రకంగా మిస్ ఇండియా ఆపిల్ బేర్ రకంగా కూడా కొన్ని మొక్కలు నాటినట్లు రైతు తెలి పాడు. ఎక్కువగా రెడ్ ఆపిల్ బేర్‌కు డిమాండ్ వస్తుండ డంతో మొత్తం అదే మొక్కలను నాటుతానని రైతు తెలి పారు. పొలం వద్దే ఆపిల్ బేర్ రకాలతోపాటు తైవాన్ జామ కూడా తోట వద్దనే విక్రయిస్తున్నట్లు చెప్పారు. కూలీలతో పని లేకుండా కేవలం భార్య,భర్తలు మాత్రమే పొలం పనులు చేసుకుంటూ తోట సాగు చేస్తున్నారు. మధు తల్లి షాపులో కూర్చొని విక్రయిస్తుం డగా తోటలో పక్వానికి వచ్చిన పండ్లు భార్యభర్తలు కోసుకొచ్చి వేస్తూ కుటుంబం మాత్రమే పొలం పనులు చేసుకుంటూ లాభాలు గడిస్తున్నారు.



రెడ్ ఆపిల్ బేర్ కాయలను కోస్తున్న మధు ఆయన భార్య భార్గవి

కశ్మీర్ రెడ్ ఆపిల్ బేర్ ఎక్కడ లేదు:



కశ్మీర్ రెడ్ ఆపిల్ బేర్ రకం ఈ ప్రాంతంలో ఎక్కడ సాగు లేదు. అందరూ వేసే పంటలకు పెద్దగా డిమాండ్ ఉండదు. అం దుకే ఎవరూ సాగు చేయని ఈ పంటను ఎంచుకున్నాను. దిగుబడులు బాగానే వస్తున్నాయి. రెడ్ ఆపిల్ బేర్ తీయగా రుచిగా ఉం డడంతో బాగా డిమాండ్ ఉంది. ప్రత్యేకంగా తోట వద్ద ఆపిల్ బేర్ పండ్ల కలిగే లాభాలను, పోషకా లను వివరిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశాను. ఎక్కు వగా పురుగు, రసాయన మందులు కూడా వాడ కుండా సాగు చేస్తున్నాను.

– చిడిపోతు మధు, రైతు

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

సీఎస్‌పురం: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చు కొని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధించాలని అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎస్ కవితాప్రియ అన్నారు. మం డలంలోని అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు తాము తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. పాఠశాల సైన్స్ ఉపా ధ్యాయులు జి.సుప్రజ, షేక్ నయీమ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేశారు. కదిరి వెం కటనర్సయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. సర్ సీవీరామన్ చిత్ర పటానికి నివాళులర్పించారు. విద్యా ర్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శిం చారు.

ఉలవపాడు: మండల పరిధిలోని పలు పాఠశాలలో మంగళవారం సైన్స్‌ఫేర్ ఏర్పాటుచేశారు. ఎంఈఓ నూకతోటి ప్రసాద్ ఉలవపాడులో సాయిహైస్కూల్‌ను పరిశీలించారు. విద్యార్థులు చిన్న నాటి నుంచే మంచి ఆలోచనలు కలిగి మంచి ప్రాజెక్టులు తయారు చేయడం వల్ల వారి మేధోశక్తి పెరుగుతుందన్నారు.

కందుకూరు అర్బన్: స్థానిక సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాలలో చైర్మన్, డైరెక్టర్ కె. జాన్‌డేవిడ్ ఆధ్వర్యం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో అలరించాయి. ప్రిన్సిపల్, కరస్పాండెంట్ షీబా డేవిడ్, ప్రధానోపా ధ్యాయురాలు సంపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చెరుకూరులో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది



సింగరాయకొండ-విద్యార్థులు ప్రదర్శిస్తున్న ప్రాజెక్టులు

సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి

పొన్నలూరు: ప్రతి విద్యార్థి సైన్సు పట్ల ఆసక్తి పెంచు కోవాలని ప్రధానోపాధ్యాయుడు గుర్రం మాధవరావు అన్నారు. చెరుకూరు ప్రాథమికోన్నత పాఠశాల్లో మం గళవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల సిబ్బంది సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో నోబుల్ బహుమతి పొందిన సీవీ రామన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు సైన్సు, గణితం పట్ల మక్కువచూపి విజ్ఞానానికి మానవియతను జతపరు చుకోవాలన్నారు.

టంగుటూరు: మండలంలోని అన్ని పాఠశాలల్లో, జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సీవీ రామన్ గొప్పతనాన్ని, సమాజానికి సైన్స్ ఆవ శ్యకతను వివరించారు. ప్రాధానోపాధ్యాయులు శ్రీని వాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటా నికి నివాళులర్పించారు. విద్యార్థులు తాము తయారు చేసిన వివిధ ప్రాజెక్టుల గురించి తోటి విద్యార్థులకు వివరించారు. హెచ్ఎం కె. శివాజీ, ఉపాధ్యాయులు డి. విజయానంద్, ఎం. చంద్రో ఖర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి



ఇర్ఫాన్‌కు నియామక పత్రాన్ని అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: ముస్లిం మైనార్టీల అభివృద్ధికి, సంక్షే మానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథ కాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో మంగళవారం కనిగిరి డివిజనల్ ఖాజీగా నియమితులైన సయ్యద్ ఇర్ఫాన్‌కు నియామక పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతిగా అభి వర్ణించారు. వైఎస్సార్ అందించిన నాల్గు శాతం రిజర్వేషన్లతో ఎందరో పేద ముస్లింలు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు వైఎస్సార్ సీపీకి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఖాజీ ఇర్ఫాన్ మాట్లాడుతూ తన నియామకానికి ఎంతో కృషి చేసిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు, డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయం తనిఖీ

సీఎస్‌పురం: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బొ మ్మల కోటేశ్వరి మంగళవారం స్థానిక గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా 2017 నుం చి 2022 వరకు రికార్డులు పరిశీలించారు. గ్రంథాల యంలోని పుస్తకాలు, డిపాజిట్‌లు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించారు. జిల్లాలో 65 గ్రంథాల యాలు ఉండగా 32 గ్రంథాలయాలకు మాత్రమే సిబ్బంది ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఔట్ సోర్సింగ్ విధానంలో ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్‌రావు ఉన్నారు

పలుకూరులో స్వచ్ఛభారత్

కందుకూరు రూరల్: మండలంలోని పలుకూరులో ఓగూరు డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. సచివాలయం, హోమియో వైద్యశాల ఆవరణలో పరిశుభ్రం చేశారు. గ్రామమంతా తిరిగి మురికి వాడల్లో బ్లీచింగ్ చల్లి, ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిం చారు. కళాశాల అసోసియేట్ డీన్ విజయపద్మ ఆధ్వ ర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

ఘనంగా టైలర్స్‌డే వేడుకలు



సీనియర్ టైలర్స్‌ను సన్మానిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, థెరిస్సా కమిటీ నాయకులు

కనిగిరి రూరల్: మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యం లో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ దర్జీల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృ షి చేస్తుందన్నారు. అనంతరం విజయల్యాబ్‌లో బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ఎస్కే నాయబ్ రసూల్ సీనియర్ టైలర్లకు, సంఘ మాజీ నాయకులను సన్మానించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎంబీవీ కృష్ణ చైతన్య నిరుపేద టైలర్లకు ఉచితం గా ఓపీలు అందచేశారు. నాయకులు సయ్యద్ నాయబ్ రసూల్, పచ్చవ శేఖర్, ద్రోణాదుల చెం చులు, ఎల్‌విసీ నారాయణ, కోటిరెడ్డి, కంటు గుర వయ్య, ఖాదర్‌బాషా, హుస్సేన్, బొట్టు శ్రీను పాల్గొ న్నారు. ఏఐటీయూసి ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణ ప్యాలె స్‌లో జరిగిన టైలర్స్ డే సభ ఇండ్లా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఏఐటీయూసి జిల్లా కార్య దర్శి సయ్యద్ యాసీన్ మాట్లాడారు.

ఉలవపాడు: టైలర్స్‌డే సందర్భంగా విలియమ్స్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసిదర్జీల గొప్పతనం గురించి వివరించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. మండల కో ఆప్షన మెంబరు ఖాదర్ బాషా, దర్జీల సంఘ అధ్య క్షుడు శ్రీరాములు, ఉపాధ్యక్షుడు దస్తగిరి, సుబ్బారెడ్డి, కోటిలింగంలు పాల్గొన్నారు.

కనులపండువగా శివలింగం ఊరేగింపు



రథంలో శివలింగాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కందుకూరు అర్బన్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో తల్లాయపాలెం శైవ పీఠాధిపతి శివస్వామి చేతుల మీదుగా శివలిం గం ప్రతిష్ట మంగళవారం కనులపండువగా నిర్వ హించారు. కందుకూరు కనిగిరి రోడ్డులోని అయ్య ప్పస్వామి ఆలయం నుంచి వాసవీనగర్ మీదుగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వరకు శివలింగాన్ని ప్రత్యేక రథంలో ఊరేగించారు.

గృహసారథులు పార్టీకి వెన్నెముక



సింగరాయకొండ-కాలనీవాసులతో మాట్లాడుతున్న వరికూటి

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి నియమించిన గృహసారథులు పార్టీకి వెన్నెముక లాంటి వారని, ప్రతి గృహసారథి తనకు అప్పగించిన పనిని సమర్థవంతంగా నిర్వహించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాల యం–4 పరిధిలో మాగుంట సుబ్బరామిరెడ్డి కాల నీలో నివసిస్తున్న గృహసారథి షేక్ ఖాజా రసూల్ ఇంటి వద్ద మంగళవారం ఉదయం నిర్వహించిన కాఫీ విత్ గృహసారథి కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. వరికూటి మాట్లాడుతూ ప్రతి గృహ సారథి తన పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ పథకాలు వస్తున్నాయా లేదా తెలుసుకుని వారికి ఏయే పథకాలకు అర్హులో తెలుసుకుని వారికి పథకాలు వచ్చేలా చూడటంతో పాటు వారితో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. ఈ సం దర్భంగా వరికూటి ఆ ప్రాంతంలోని కాలనీ వాసు లతో ప్రత్యేకంగా సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నామని ఇంతవరకు స్థలం మం జూరయినప్పటికీ స్థలం మాత్రం చూపలేదన్నారు. దీనిపై తహసీల్దారుతో మాట్లాడి సమస్య పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో తాగునీరు, వీధిలైట్లు, విద్యుత్ స్తంభాల సమస్యలు పరిష్కరి స్తానన్నారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, వడ్డెల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, మండల సచివాలయ కన్వీనర్ తన్నీరు సుబ్బా రావు, షేక్ సలీంభాషా, షేక్ పటేల్, నాయుడు వెం కటేశ్వరరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ పి. ఆదిల క్ష్మి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పామూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు పామూరులో 4 పోలింగ్ కేంద్రాలు కేటాయించినట్లు తహసీల్దార్ బీఆర్ఎల్‌వీ ప్రసాద్ తెలిపారు. ఎన్నికలు జరగ నున్న ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని నాలుగు పోలింగ్ బూత్ లను క్షేత్రస్థాయిలో తహసీల్దార్ బీఆర్ఎల్‌వీ ప్రసాద్, ఎన్నికల జోనల్ అధికారి, ఇరిగేషన్ డీఈ బి.రవి, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు పరిశీలిం చారు. పోలింగ్ కేంద్రంలో నీటి వసతి, విద్యుత్, భద్రత అంశాలను పరిశీలించారు. సీసీకెమెరాలు, ఇతర అంశాలపై కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమ ణయ్య, ఎంఈఓ, పాఠశాల హెచ్ఎం రవీంద్రనా థ్‌ను అడిగి వివరాలు సేకరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీఆర్వో షేక్.రఫి ఉన్నారు.



పోలింగ్‌బూత్‌లను పరిశీలిస్తున్న అధికారులు

నీటి విడుదలకు యత్నిస్తే కఠిన చర్యలు

పామూరు: ఇరిగేషన్ పరిధిలోని పామూరు పాతచె రువు నీటి విడుదలకు యత్నిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని ఇరిగేషన్ డీఈ బి.రవి తెలిపారు. పామూరు పాత చెరువు నీటిని కొందరు ఉద్దేశ పూర్వకంగా రాత్రివేళల్లో వృథాగా వదలివేస్తు న్నారని ఇటీవల ఆయకట్టు రైతులు, సీపీఐ నాయ కులు ఆందోళన చేపట్టారు. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం డీఈ రవి క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలించి రైతులతో, పలువురితో చర్చిం చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన డీఈ నీటిని వృథాగా విడుదల చేస్తే సహించేది లేద న్నారు. కొందరు రైతులు తాము సాగుచేసుకున్న పొగాకు ఎండిపోతోందని ఆయన దృష్టికితేగా సాగును పరిశీలించడంతో పాటు సాగుచేసిన పొలాలు పాతచెరువు ఆయకట్టులోవైతే రైతులతో చర్చించి మెజారిటీ రైతుల అభిప్రాయం తీసుకుని తుదినిర్ణయం తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ ఏఈ శ్రీను, ఐసీ అసిస్టెంట్ షేక్.నాయబ్‌రసూల్, సీపీఐ నాయకులు సయ్యద్ మౌలాలి, పోతల ప్రభాకర్, పాలపర్తి మస్తాన్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు అంచూరి సత్యంరెడ్డి, పామూరు, రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ డీఈ రవి

మహిళలకు నాటుకోళ్లు పంపిణీ

గుడ్లూరు: మండలంలోని పలు గ్రామాలకు చెం దిన పొదుపు సంఘాల మహిళలకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 100 యూనిట్ల నాటుకోళ్లను ఏపీఎం అశోక్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, వారి జీవనోపాధులు మెరుగుపరిచేందుకు నాటుకోళ్లు అందజేస్తున్నామన్నారు. ఈ కోళ్లను జాగ్రత్తగా పెంచుకుంటే ఒక్కో కోడి సుమారు 100 పైకి గుడ్లు పెడుతుందన్నారు. సీసీలు మాల్యాద్రి, జిలానీ, అనూరాధ పాల్గొన్నారు.

లింగసముద్రం: జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో వైఎస్సార్ క్రాంతి పథం కింద పొదుపు మహిళలకు 100 యూనిట్ల కోళ్లను డీపీఎం భానుప్ర సాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెరటి కోళ్లను పెంచు కొని ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఏపీఎం సింహాద్రిరావు, మండ సమైఖ్య అధ్యక్షురాలు రమ ణమ్మ, సీసీలు నారాయణమ్మ, జయంతి, మాధవ రావు, మాధవ పాల్గొన్నారు.



తెట్టులో నాటుకోళ్లను తీసుకుంటున్న మహిళలు

గోడౌన్‌ను పరిశీలించిన సబ్‌కలెక్టర్

కందుకూరు: మార్కెట్‌యార్డులోని సివిల్ సప్లయ్ గోడౌన్‌ను సబ్‌కలెక్టర్ శోభిక మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లోని స్టాక్‌ను క్షుణ్ణం గా పరిశీలించారు. రికార్డులు పరిశీలించి స్టాకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఎం త సరుకు పంపిణీ చేస్తున్నారు, ఏ సమయానికి చేరుస్తున్నారని ఆరా తీశారు. సిబ్బంది నిరం తరం పర్యవేక్షణ చేయాలని, సరుకు పూర్తిగా షాపులకు చేరే వరకు నిఘా ఉంచాలని అధికారు లను ఆదేశించారు. రికార్డు నిర్వహణ సక్రమంగా ఉండాలని తప్పులతడకలు ఉండవద్దని హెచ్చరిం చారు. పేదలకు సరఫరా చేసే అన్నీ సరుకులు సక్రమంగా ప్రజలకు చేరాలని సూచించారు.



గోడౌన్‌లో తనిఖీ చేస్తున్న సబ్‌కలెక్టర్ శోభిక

కెనరా బ్యాంక్ Canara Bank

ఒంగోలు మెయిన్ బ్రాంచ్ (2536)
ఎ.ఆర్.ఎస్. కాంప్లెక్స్, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ☏: 08592-283852, 8331015732

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible] రూ.62,26,817/- [illegible] స్థిరాస్తిని తేది 31-03-2023 న [illegible]

ఇ-వేలం తేది & సమయం: 31-03-2023, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఒంగోలు మెయిన్ బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0002536 చివరి తేది: 30-03-2023, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

[illegible]

ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, [illegible] సర్వే నం. 452/1, [illegible]

రిజర్వు ధర: రూ. 4,35,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 43,500/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పర్చాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఒంగోలు మెయిన్ బ్రాంచ్, అధీకృత అధికారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08592-283852.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. [illegible] మొబైల్: 9948182222.

తేది: 28-02-2023, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్